ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -356 పేజీలు - 08 వెల - 06/- బుధవారం 2 ఏప్రిల్ 2025

# ప్రజలే ముందు..

## కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఎపిలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్ప వారసత్వంగా వచ్చిపడింది



**బాపట్ల, ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):-** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. మిగతాది 2లో...

## 2026 నాటికి
# నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

### నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
### హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):- 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. మిగతాది 2లో...

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం




న్యూఢిల్లీ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):- దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. మిగతాది 2లో...

## స్థానిక సంస్థల ప్రతినిధులతో
# నేడు జగన్‌భేటీ

### రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన



అమరావతి,,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):- ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించినవారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ మిగతాది 2లో...

# టోల్ గేట్లకు గుడ్‌బై ?

### జాతీయ రహదారులపై సరికొత్త టెక్నాలజీతో టోల్ ఛార్జీలు




8లో

# ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

- కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి,,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):-ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.మిగతాది 2లో...

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు



- ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ కేసు
- నివేదిక ఆధారంగా సంజయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం
- సంజయ్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):- ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించిందిమిగతాది 2లో...

# హెచ్‌సీయూపరిస్థితుల పై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి



2లో

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

- రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్
- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
- ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):- కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు.రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు.మిగతాది 2లో...

# ప్రజలే ముందు..తరవాతే మిగతా పనులు

**(మొదటి పేజీ తరువాయి)**

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కలిషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు



నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

## నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

## హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**(మొదటి పేజీ తరువాయి)**

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు-చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు



అమరావతి, ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):-: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు- ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

**(మొదటి పేజీ తరువాయి)**

. వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైర్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై కూటమి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ తర్వాత నివేదికను ఏసీబీకి పంపించింది. ప్రాథమిక సాక్షాధారాలతో సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

# స్థానిక సంస్థల ప్రతినిధులతో నేడు జగన్‌భేటీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు-, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

# ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

**.(మొదటి పేజీ తరువాయి)**

ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు- చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు-లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

**(మొదటి పేజీ తరువాయి)**

సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెచ్‌సీయూపరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా

**హైదరాబాద్,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):-** కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

# పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

**అమరావతి, ,ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):-**

నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్



పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు.

ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

# కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరిన ముస్లిం సోదరులు

**పాములపాడు ఏప్రిల్-1 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడు లో, భారతదేశ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియపరుస్తూ, కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు, అన్ని ప్రజా సంఘాల నాయకులతో కలిసి నేడు రామసముద్రం రస్తాలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకొని, ప్రత్యేక ఈద్ నమాజు చేసి, పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ, దౌర్జన్య యుద్ధాన్ని ఆపాలని, ఇజ్రాయిల్ పైనుండి బాంబుల వర్షం కురిపించి అమాయకులైన పాలస్తీనా పిల్లలను, మహిళలను, ప్రజలను లక్షల మందిని చంపి నరమేధం సృష్టిస్తుందని, దీన్ని వెంటనే ఆపాలని అల్లాకు వేడుకుంటూ, దుఃఖిస్తూ, ముక్తకంఠంతో దువా చేయడం జరిగింది. అదే విధంగా వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.
ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్ అనంతరం కేజీ రోడ్డు మీద ఉన్న మజీద్ ఏ హాస్మి దగ్గర నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి, అక్కడ నల్ల చట్టానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మజీదే హాస్మి ఇమామ్ షేక్.ఆరిఫ్ మౌలానా, సుభాన్ మౌలానా, నూర్ భాషా సంఘం మండల అధ్యక్షుడు పి. మౌలా హుస్సేన్, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, హాజీ షేక్. మహబూబ్ బాషా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షెక్షావలి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సయ్యద్.మహబూబ్ బాషా, ముస్లిం మైనారిటీ కమిటీ మండల అధ్యక్షుడు కే.ఎస్ఎం.ఖాసిం, ముస్లిం పెద్దలు ఇస్మాయిల్ అమీర్ సాబ్, అబ్దుల్లా, అన్వర్ భాష, అబ్దుల్ బషీర్ హాఫీసాబ్, షేక్.అక్బర్ బాషా, షేక్.జబీబుల్లా, షేక్.ఫరీద్, తదితర ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుచుకుంటుందని అన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర్లను స్థానం కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారి బోర్డుల్లో ముస్లింలకు కూడా స్థానం కల్పిస్తారా అని నిలదీశారు. ఎవరికి కేటాయించిన సంస్థల్లో వారు ఉంటే ఆ సంస్థలకు, దేశానికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్స్ వ వక్ఫ్ సవరణ బిల్లు వలన ముస్లిం సమాజానికి నష్టం కలుగుతుందని అలాగే మా పూర్వీకులు మజీదులు, ఈదుగాలు, కబ్రస్థాన్ లు, ఇతర మదరసాలు వాటి సౌకర్యాలు మరియు అవసరాలు తీర్చుకోవడం కోసం మా పూర్వీకులు భూములు దానం చేసి సహకరించి ఆలోచన భవిష్యత్ అవసరాల కోసమేనని తెలియజేశారు.
ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఐకమత్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ రకంగా నిర్వహించేదానిలో అందరూ భాగస్వాములు కావాలని ఆస్తులను కాపాడుకోవడం బోర్డును సంరక్షించుకోవడమే ప్రధాన లక్ష్యంగా మన అందరి ఆలోచన ఉండాలని అందుకు అభ్యుదయవాదులు మానవతావాదులు రాజకీయ పార్టీలు అందరూ కూడా ఏదైతే మైనారిటీ వర్గంగా ఉన్న ముస్లిం సమాజానికి అండగా ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేయించి, కేంద్రానికి పంపాలన్నారు. కూటమి ఎంపీలతో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమిలో ఉన్న పార్టీలు అన్ని ముస్లిం సమాజానికి ద్రోహం చేశారని భావించి భవిష్యత్తులో తగిన బుద్ధి వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలోని పింఛన్‌దార్లకు రూ.103.30 కోట్ల రూ. పంపిణీ

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూల్లో ప్రతినిధి ఏప్రిల్ 01(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 302 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.30 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని సాయిబాబా సంజీవ నగర్ లో అరుణ జ్యోతి, శంకరమ్మ లకు వితంతు పెన్షన్లు, దేవర్ల నరసింహులు, భీమక్క, లలితా బాయి, రాగప్ప లకు వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ అందచేసే సమయంలో సర్వర్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?? టెక్నికల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ పెన్షన్ లు సరైన సమయానికి ఇస్తున్నారా?? ఉదయం





ఏ సమయానికి ఇస్తున్నారు ?? ఒకవేళ ఈ నెల మీరు పెన్షన్ తీసుకోకపోతే వచ్చే నెల రెండు పెన్షన్ లు కలిపి తీసుకోవచ్చు అని కలెక్టర్ పెన్షన్ దారులకు అని అవగాహన కల్పించారు. దేవర్ల నరసింహులకు వృద్ధాప్య పెన్షన్ ను అందచేస్తూ కలెక్టర్ వారి కుటుంబం, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నారు.. అతని ఇల్లు సరిగా లేకపోవడంతో ఇంటిని నిర్మించుకునేందుకు అతని నుండి దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయం సిబ్బందిని ఆదేశించారు%ౌ% ఎవరికైనా ఇల్లు లేకపోయినా, గుడిసెలో ఉన్నా, ఇల్లు సరిగా లేకపోయినా, అలాంటి వారికి ఇల్లు మంజూరు చేసేందుకు దరఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా అవినాష్ శెట్టి బాధ్యతలు స్వీకరణ

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01(రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఏం.అవినాష్ శెట్టి మంగళవారం యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మంగళవారం కర్నూల్ లోని తన కార్యాలయంలో అవినాష్ శెట్టి నీ ఘనంగా సత్కరించారు. లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా,రాష్ట్రం అభివృద్ధి కోసం అవినాష్ శెట్టి చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా దేశవ్యాప్తంగా యోగ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా



నూతన కమిటీ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు . 2029 మార్చ్ వరకు కమిటీ కొనసాగుతుందన్నారు. అనంతరం అవినాష్ శెట్టి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు పాటు భారతదేశ వ్యాప్తంగా యోగ క్రీడా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారన్నారు. ప్రతిభగల యువ యోగ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుగా ఉంటాయని అన్నారు. తనను ప్రోత్సహించిన ఏషియన్ యోగ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ అగర్వాల్,నూతన అధ్యక్షుడు అనిరుద్ గుప్తా,పాటు ప్రధాన కార్యదర్శి అభినవ జోషి,ఉపాధ్యక్షులు మనోహర్ కుమార్, అధ్యక్షుడు సింహరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు వర్మలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ బాధ్యత స్వీకరణ పట్ల జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.ఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, కార్యనిర్వక కార్యదర్శి సునీల్ కుమార్,సభ్యులు డాక్టర్ రుద్ర రెడ్డి,ఈశ్వర్ నాయుడు,జిల్లా యోగ సంఘం సభ్యులు సాగర్,సాయి కృష్ణ, ముంతాజ్ బేగం,నాగరాజు లు వర్షం వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం

**జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటు**

**ఈ ఏడాది 8500 ఫారం పాండ్స్, 300 పశువుల తొట్టెల నిర్మాణానికి చర్యలు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 1(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ వివరిస్తూ 2.14 లక్షల కుటుంబాలకు 89 లక్షల పనిదినాలు కల్పించి రూ.250 కోట్ల వేతనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.144.50 కోట్ల ఖర్చుతో సి.సి రోడ్లు, గోకులాలు, పారం ఫాండ్స్, ప్లాంటేషన్ తదితర పనులను చేపట్టడం జరిగిందన్నారు. రూ.78 కోట్లతో సుమారు 119.72 కిలోమీటర్ల మేరకు రహదారులు నిర్మించి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలించిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున రూ. 286/- రూపాయలు కల్పించి, కర్నూలు జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. కుంటలు, చెరువులలో పూడిక తీత పునరుద్ధరణకు సంబంధించి 1496 పనులు చేపట్టి 149.60 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.17.03 కోట్లను కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందన్నారు. %ూజ ూ% చిన్న/సన్నకారు రైతుల పొలాల్లో 981 పంట కుంటలు నిర్మించి రూ.11.77 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. సుమారు 6273 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీసి తద్వారా రూ. 92.91 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. పశువులకు సుమారు 751 గోకులాలను నిర్మించి రూ.11.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.5.86 కోట్ల ఖర్చుతో 2186 రైతుల పొలాలలో 3774 ఎకరాలలో మామిడి, బత్తాయి, సపోటా, మునగ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు. 2025-26 సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల వివరాలురాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యత లో భాగంగా రాబోయే 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయలతో 300 పశువుల తొట్టెల నిర్మాణాలను ఏప్రిల్ 10 వ తేది లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రూ.54 కోట్లతో, 12 లక్షల పనిదినాలు కల్పించి 8500 సేద్యపు నీటి కుంటలు/ పంట సంజీవిని పనులు మే 31వ తేది లోపల పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 138 చెరువులు/కుంటలు పూడికతీత, పునరుద్ధరణ పనులు, సుమారు 3000 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీత పనులకు రాబోవు 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున 307/- రూపాయలు నిర్దేశించి, రాబోవు సంవత్సరంలో 300 కోట్ల రూపాయలు వేతన రూపంలో ఖర్చు చేయడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

# పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మత్తులు చేపట్టండి

**- లీకేజీ ఏర్పడితే స్థానికులు వెంటనే సమాచారం ఇవ్వాలి**

**- నగరపాలక కమిషనర్ ఆ ఉన్ ఆ యస్.రవీంద్ర బాబు**

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే జాప్యం చేయకుండా వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వీకర్ సెక్షన్ కాలనీ, పెద్దపాడు రహదారి ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించారు. వేసవి కాలం ప్రారంభమైనందున తాగునీటి వృథా అరికట్టాలని, నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని కమిషనర్ అధికారులను సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే అక్కడి స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, నీటిని పొదుపుగా వాడుకుంటూ, నీటి వృథాను అరికట్టేందుకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వర్క్ ఇంస్పెక్టర్ కేశవ్, తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు లో ఘనంగా ఎద్దుల బండలాగుడు పోటీలు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 రిపబ్లిక్ న్యూస్:** ఉగాది ఉత్సవాలు కర్నూలు లో మూడో రోజు కొనసాగుతున్నాయి. కల్లూరు రైతు సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల రాతిదూలం లాగుడు కార్యక్రమం నిర్వహించారు. గత 35 సంవత్సరాల నుంచి ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల నుంచి రైతులు వారి ఎద్దులను తీసుకుని వచ్చారు. మొదటి ఏడు విజేతలకు నిర్వహకులు బహుమతులు ఏర్పాటు చేశారు. రైతులను ఉత్సహపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని వారు తెలిపారు. మొదటి బహుమతి క్రీ.శే. బీ. ఈశ్వరప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారులు 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి క్రీ.శే.వాడాల గణేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం వాడలా రామిరెడ్డి 45 వేల రూపాయలు, తృతీయ బహుమతి డోగూరు రాముడు 40 వేల రూపాయలు,నాలుగో బహుమతి కురువ మల్లయ్య 30 వేల రూపాయలు,ఐదో బహుమతి డోగూరు వెంకటేశ్వర్లు 25 వేల రూపాయలు, ఆరో బహుమతి ఎస్.మాలిక్ బాష 20 వేల రూపాయలు,ఏడో బహుమతి క్రీ.శే. మీసాల తిమ్మన్న కుమారులు పదివేల రూపాయలు అందించారు. ఈకార్యక్రమంలో లక్ష్మీ రెడ్డి. రైతు సంఘం అధ్యక్షుడు.లక్ష్మీ రెడ్డి,కల్లూరు పెద్దలు రామకృష్ణ, మహేశ్వర రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆత్మీయ సమావేశం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):** ఉద్యోగంలో చేరి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలీసులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన 1995 బ్యాచ్ పోలీసులు కర్నూలు లోని కిసాన్ ఘట్ వద్ద సందడి చేశారు. విధి నిర్వహనలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో అందరూ ఒకచోటచేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. 1995 బ్యాచ్ సభ్యులు పోలీసు శాఖలో కీలకమైన విభాగాల్లో విధులు నిర్వహించి జిల్లాకు పేరుతెచ్చేవిధంగా తమసేవలు ఉన్నాయని వారు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో కర్నూలు జిల్లాలో 47 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వస్తే వాటిని 318 ఫోస్టులకు పెంచారని అందువల్ల వారు కోట్ల విజయభాస్కర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. తమ బ్యాచ్ లో 40 మంది చనిపోయారని వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్నారు. పోలీసు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు. నాగరాజు, కృష్ణారెడ్డి.సుకుమార్.ఖాజా హుస్సేన్,వాసు,శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మండలంలోని, చెలిమిళ్ల గ్రామంలో

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ చేసిన ఎంపీడీఓఎన్.చంద్రశేఖర్

**పాములపాడు మార్చి-1 రిపబ్లిక్ న్యూస్:-**
నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పండగ వాతావరణం నెలకొందన్నారు. అంతేకాకుండా ఉగాది, రంజాన్ పండుగలు వచ్చాయి. ఇది కూడా ఊరురా పింఛన్ ల పండుగలా సాగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మేలు చేసే ప్రభుత్వంగా



అన్ని చర్యలు చేపట్టిందన్నారు. పాములపాడు మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)- ఎన్.చంద్రశేఖర్ చెలిమిళ్ల గ్రామంలో పర్యటించి తగిన సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ దారులకు పింఛన్ అందజేశారు. అంతేకాకుండా ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ ప్రజలకు పింఛన్ల గురించి కొన్ని అవగాహన కొరకు ముఖ్యమైన విషయాలు చెప్పడం జరిగింది. అన్ని వృద్ధాప్య, వితంతువులకు- 4000/-రూపాయలు, వికలాంగులకు-6000 రూపాయలు మీ ఇంటిదగ్గరకే వచ్చే పెన్షన్ల డబ్బులు ఇస్తున్నారన్నారు. కాబట్టి మీరందరూ తప్పకుండా సచివాలయ సిబ్బంది కి అందుబాటులో ఉండి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది. వెల్ఫేర్ అసిస్టెంట్, సాయి ప్రసన్న, ఏఎన్ఎం- శ్వేత, మహిళా పోలీస్, అరుణ, ఇంజనీర్ అసిస్టెంట్ సుధాకర్, సర్వేయర్ హరి కృష్ణ, విజయసాహు, హార్టికల్చర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 6వ తేదీ శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవం

## గోడపత్రికా ఆవిష్కరించిన కమిటీ సభ్యులు



**నంద్యాల, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్):** లోక కళ్యాణార్థం శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవం పట్టణంలోని శ్రీ త్యాగరాజ స్వామి దేవస్థానం నందు06-04-2025వ తేది ఆదివారం ఉదయం 11-30ని..లకు నిర్వహించబడునని కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. భక్తాదులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, కనులార శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం తిలకించి స్వామివార్ల అనుగ్రహము పొంది తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరనీ కమిటీ సభ్యులు కోరారు. శ్రీ సీతారాములవారి కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ మద్యాహ్నం 1-00 గంద..లకు జరుగును, సాయంత్రం 5-00 గం..లకు శ్రీ సీతారామలక్ష్మణ, శ్రీ ఆంనేయస్వామి వారి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం జరుగును. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిలుగా యన్.యం.డి. ఫరూక్ మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రి, బైరెడ్డి శబరి నంద్యాల పార్లమెంటు సభ్యులు, టి.తులశిరెడ్డి ఎ.పి.మార్సెడ్ డైరెక్టర్, ప్రముఖ న్యాయవాది, మల్లెల రాజశేఖర్ గౌడ్ టీటీడీ పాలకమండలి సభ్యులు, టి.డి.పి.నంద్యాల జిల్లా అధ్యక్షులు, రుద్రకోటి సదాశివం ఏపీ నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మెన్, పాలకవీటి విజయకుమార్ ఏపీ నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వారు పాల్గొనుచున్నారు.

# ముగిసిన పది పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక తనిఖీ అధికారులు

## పరీక్షల చివరి రోజు కావడంతో విద్యార్థులకు భావోద్వేగం





**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్):-** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బండి ఆత్మకూరు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. దీంతో విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఇన్నాళ్లు కలిసి తిరిగి ఇకనుంచి దూరం కావాల్సి వస్తుందని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అలాగే పరీక్షలు పూర్తి కావడంతో మరి కొంతమంది విద్యార్థులు కలిసి ఉన్న కొద్దిపాటి సమయం సంతోషంగా గడిపారు. మార్చి 17న ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు చివరి రోజు మంగళవారం సోషల్ పరీక్షతో ముగిశాయి. కాగా పరీక్షలు ప్రారంభం నాటి నుంచి చివరి రోజు వరకు ప్రశాంతంగా జరిగాయి.జిల్లా స్క్వాడ్ బృందం సభ్యులైనటువంటి ఎస్.బ్రహ్మం తహాసిల్దార్ ఎం.సోమేశ్వరిలు చివరి రోజు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పరీక్ష కేంద్రం, ఏపీ మోడల్ స్కూల్ , సంత జుటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లోని పరీక్షా కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారులు ఆర్.యశోద,జి.మోహన్ రెడ్డిలు ఉన్నారు. చివరి రోజు పరీక్షకు మూడు పరీక్ష కేంద్రాల్లో కలిపి 540 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 525 మంది మాత్రమే హాజరయ్యారు. 15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# రైతు జాతీయ సదస్సును జయప్రదం చెయ్యండి



**హొల్లగుంద ప్రతినిధి ఏప్రిల్ 01(రిపబ్లిక్ న్యూస్)** హొళగుంద, మంగళవారం దేవనకొండ ఆస్పరి ఆదోని మీదుగాహొళగుందకు జీపు జాత చేరుకోవడం జరిగింది బస్టాండ్ సర్కిల్లో రైతుల పడుతున్న కష్టాల గురించ కష్టాల గురించి వివరించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేంద్రయ్య కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య హొళగుంద సిపిఐ మండల కార్యదర్శి బి మారెప్ప మాట్లాడుతూ ఎంతోమంది ముఖ్యమంత్రి అయ్యారు కానీ రైతులు కష్టాన్ని ఏ ముఖ్యమంత్రి కూడా తీర్చలేదని అన్నారు టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవి చేపట్టి దాదాపు సంవత్సరం అవుతుంది సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చారా కానీ ఒక్క ఆమె కూడా నెరవేర్చలేదన్నారు రైతులకు జాతీయ ఉపాధి పనిలో ఒక ఎకానికి వంద మంది కూలీలు చొప్పున ఏర్పాటు చేయాలని రైతులకు 60 సంవత్సరాలు నిండిన తర్వాత పింఛన్ పదివేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కృష్ణయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న సిపిఐ కార్యకర్తలు వెంకన్న యూసుఫ్ నూర్ భాషా అశోక్ సిపిఐ మహిళ సంఘం నాయకురాలు భూలక్ష్మి వనిజమ్మ సేకుని బి నెహ్రూన్ బి కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు నిర్వహణ

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు, జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నగరంలోని పాత పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలో ఉన్న దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని తెలిపారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారన్నారు. ఈ ఏడాది పరీక్షలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విద్యాధికారులకు సూచించారు. తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. ఈ ఏడాది సమస్యాత్మక కేంద్రాలలోనూ ఏ చిన్న ఘటన జరగకుండా పరీక్షలు నిర్వహించామని కలెక్టర్ వివరించారు.

# పెన్షన్ దారుని ఆచూకీ తెలుసుకొని ..పెన్షన్ అందజేత



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01(రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు, మంగళవారం నాడు హైదరాబాద్ లోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న కర్నూలు వన్ టౌన్ వాసి శ్రీ బలుసా జయ ప్రకాష్ గత రెండు నెలలుగా పెన్షన్ తీసుకోవడం లేదు., సదరు పెన్షన్ దారుని ఆచూకీ విచారించినా పీడీఓ ప్రసాద్ హైదరాబాద్ నందు శ్రీ కార్తికేయ వృద్ధాశ్రమం, కుత్బుల్లాపూర్,హైదరాబాద్ నందు ఆశ్రయం పొందు తున్నాడని తెలిసి సదరు మంజూరైనా రెండు నెలల పింఛన్ మొత్తాన్ని అందచేసినాడు. బలుసు జయప్రకాశ్ రక్త సంబంధికులు ఎవరు లేరు మరియు వారి బంధువుల సహాయంతో ఇక్కడ చేరుకున్నాడని ఈ పెన్షన్ మొత్తం తన వ్యక్తిగత ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుందని, మరియు స్థానిక కార్పొరేటరు శ్రీ కె.పరమేష్ కి మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసియున్నారు.

# కల్లూరు రైతు సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల రాతిదూలం లాగుడు కార్యక్రమం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 రిపబ్లిక్ న్యూస్**
ఉగాది ఉత్సవాలు కర్నూలు లో మూడో రోజు కొనసాగుతున్నాయి. కల్లూరు రైతు సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల రాతిదూలం లాగుడు కార్యక్రమం నిర్వహించారు అను. గత 35 సంవత్సరాల నుంచి ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల నుంచి రైతులు వారి ఎద్దులను తీసుకుని వచ్చారు. మొదటి ఏడు విజేతలకు నిర్వహకులు బహుమతులు ఏర్పాటు చేశారు. రైతులను ఉత్సహపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని వారు తెలిపారు. మొదటి బహుమతి బీ. ఈశ్వరప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారులు 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి వాడాల గణేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం వాడలా రామిరెడ్డి 45 వేల రూపాయలు, తృతీయ బహుమతి దోగూరు రాముడు 40 వేల రూపాయలు,నాలుగో బహుమతి కురువ మల్లయ్య 30 వేల రూపాయలు,ఐదో బహుమతి దోగూరు వెంకటేశ్వర్లు 25 వేల రూపాయలు, ఆరో బహుమతి ఎస్.మాలిక్ బాష,ఏడో బహుమతి . మీసాల తిమ్మన్న కుమారులు పదివేల రూపాయలు అందించారు.ఈకార్యక్రమంలో లక్ష్మీ రెడ్డి. రైతు సంఘం అధ్యక్షుడు.లక్ష్మీ రెడ్డి,కల్లూరు పెద్దలు రామకృష్ణ, మహేశ్వర రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటెద్దు బండి పందెం విజేతకు అర కిలో వెండి బహుకరించిన మంత్రి టిజి భరత్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో టిజివి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంటెద్దు బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వెంకటరమణ కాలనీకి చెందిన హుశేనీ ఎద్దు మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో బంగారుపేటకు చెందిన మద్దిలేటి ఎద్దు నిలిచింది. వెంకట రమణ కాలనీలోని రఫికి చెందిన ఎద్దు మూడవ స్థానంలో నిలిచింది. పోటీల అనంతరం గెలిచిన ఎద్దుల యజమానులకు మంత్రి టి.జి భరత్ ఆయన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన హుశేనీ ఎద్దుకు మంత్రి టీజీ భరత్ అర కిలో వెండిని బహుమతిగా అందించారు. రెండవ స్థానంలో వచ్చిన ఎద్దుకు మార్కెట్ వ్యాపారస్థులు 15 తులాల వెండి, మూడవ స్థానంలో నిలిచిన ఎద్దుకు మార్కెట్ కమిటీ 10 తులాల వెండిని బహుమతిగా ఇచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిజివి ట్రేడ్ యూనియన్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శేషగిరిశెట్టి, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు బాలయ్య, టిడిపి వార్డు నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను పరిశీలించిన

## ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదోని, రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో భూమి యజమానులకు 9(2) నోటీసులోని విస్తీర్ణంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే, సెక్షన్11 నోటీస్ ద్వారా మొబైల్ మెజిస్ట్రేట్ వారికి అప్పీల్ చేసుకోవచ్చని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆదోని మండలంలోని పైలట్ గ్రామంగా ఎన్నికైన పెసలబండ గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు 9(2) నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆదోని మండలంలో రీ-సర్వే పైలట్ ప్రాజెక్టుగా పెసలబండ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 1591.58 ఎకరాలు మరియు 474 ఖాతాలు ఉన్నాయని, ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏడు బృందాలను మరియు ఒక కమ్యూనికేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 20న ప్రారంభమైన రీ-సర్వే ప్రక్రియలో గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి చేసి, ప్రస్తుతం 9(2) నోటీసులను రైతులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూమి యజమాని భూమి యజమానులు నోటీసు నందు నమోదు చేసిన విస్తీర్ణములను సరిచూసుకొని ఏదైనా అభ్యంతరంలో ఉంటే మొబైల్ మెజిస్ట్రేట్ వారికి సెక్షన్ 11 నోటీసు ద్వారా అప్పీలు చేసుకోనగలరని సబ్ కలెక్టర్ సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, రీ-సర్వే ఉప తహశీల్దార్ పెద్దయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ ఈశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం.

## నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు.







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 1 (రిపబ్లిక్ న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో బళ్లారి చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ దగ్గర వరకు ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల బ్యానర్లను తీసివేసి నిరసన తెలిపి అనంతరం ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు అబుబక్కర్, సాయి ఉదయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు భయపడుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే పెద్ద పెద్ద బ్యానర్లు రోడ్లకు ఇరువైపులా కట్టి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రచారం చేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. లక్షల వేల ఫీజులతో అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ అధికారులే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు సహకరిస్తున్నట్టు కనిపిస్తుంది. ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు సహకరించడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాము. ఇప్పటికైనా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు అంజి ,ఆర్యన్ నగర సహాయ కార్యదర్శిలు పృద్వి నగర నాయకులు నిఖిల్, పవన్, సాయి, ఇమ్రాన్ , అశ్వక్షపాయ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండ్ల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని చిల్వకోడూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన శెఖల్ల గ్రామానికి చెందిన దొనకొండ సుధీర్ కి మొదటి బహుమతిగా 2.5 గ్రాముల బంగారాన్ని గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ద్వితీయ స్థానంలో గెలుపొందిన జగదేవ్ పేట గ్రామానికి చెందిన క్యాతం జితేందర్ కు స్వర్గీయ దాసరి లచ్చవ్వ- భీమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 100 గ్రాముల వెండి, తృతీయ స్థానంలో గెలుపొందిన తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గుండు మల్లన్న కు 50 గ్రాముల వెండిని భగత్ సింగ్ యూత్ సభ్యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి, వైస్ చైర్మన్ సింగరపు కొమరయ్య, మజ్జా, కందుకూరి శ్రీనివాస్, గోత్కూరి చంద్రయ్య (చందు) యాదవ్, కోన రాజేందర్, జంగం నాగయ్య, అల్లాడి వేణు, నక్క కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునికి సన్మానం



**జగిత్యాల ఏప్రిల్ 01 ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఇటీవలే నియామకమైన వెల్గటూర్ ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ కు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్, పూదరి రమేష్, మెరుగు మురళి,గెల్లు శ్రీనివాస్ యాదవ్, గుండాటి సందీప్ రెడ్డి, గుర్రాల శ్రావణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, మన్నె జితేందర్, శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు

# గ్రామ/వార్డు సచివాలయ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయండి

## ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టండి - వాట్సాప్ ద్వారా పౌర సేవలు విస్తృతం చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 01, రిపబ్లిక్ న్యూస్ :-**
గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సచివాలయ సర్వీసులు, ఉపాధి హామీ, హౌసింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్, మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్, ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోఆర్డినేట్స్ లో తక్కువ శాతం పెండింగ్ లో పెండింగ్ లో ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్క్ ఫ్రం హోమ్ కు సంబంధించి ఇంకా 2,61,835 మంది పెండింగ్ ఉన్నారని అందులో నంద్యాల (అర్బన్), పాములపాడు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ (అర్బన్), గోస్పాడు, సిరివెళ్ల, డోన్ (అర్బన్), నంద్యాల (అర్బన్), బేతంచెర్ల (రూరల్), బనగానపల్లె (రూరల్) పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు ఎంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్ కు సంబంధించి ఆత్మకూరు (రూరల్), కొలిమిగుండ్ల, రుద్రవరం, బనగానపల్లె, సిరివెళ్ల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ (అర్బన్), జూపాడు బంగ్లా మండలాల్లో 3636 మంది ఎంప్లాయిస్ డేటా పెండింగ్ లో ఉందని డిఎల్డిఓలు సచివాలయ సిబ్బందిచే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోడ్నెట్స్ కు సంబంధించి ఇంకా 12వేలు పెండింగ్ లో ఉన్నాయని అందులో ఆత్మకూరు (రూరల్), పాములపాడు, కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల (రూరల్), ఆళ్లగడ్డ (అర్బన్), డోన్, నందికొట్కూరు మండలాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ కేవైసీ కి సంబంధించి ఇంకా 2,68,182 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ, నాన్ రెసిడెన్ట్, చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ తదితర సర్వేలను పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇన్ అండ్ ఔట్ హాజరు శాతాన్ని కచ్చితంగా పాటించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులకు తెలియజేసి గృహాలు నిర్మించుకునేలా మోటివేట్ చేయాలన్నారు. ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పగిడ్యాల, ఆత్మకూరు (అర్బన్), డోన్, జూపాడుబంగ్లాలోని లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్న అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక సరిగా తీసుకోవాలన్నారు. శ్రీశైలం, మహానంది, జూపాడుబంగ్లా మండలాల్లో ఒక్క ఇల్లు కూడా స్టేజ్ కన్వర్షన్ కు రాలేదని నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెడితే పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులకు కూడా గ్రీన్ షేడ్స్, సరిపడ త్రాగునీరు తెచ్చుకునేలా అవగాహన కల్పించడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లోని త్రాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేస్తూ, ప్రతి రెండు రోజులకు ఒకసారి %ఎ%2ఎస్ కిట్ల ద్వారా నీటి నమూనాలను సేకరించి వాటిని పరీక్ష చేస్తూ ఉండాలన్నారు. ప్రతి మండలంలోనూ త్రాగునీటి సమస్యను నివారించడానికి గాను కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పాడి పశువులకు ఇబ్బంది లేకుండా పశుగ్రాసాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి4 సర్వేకు సంబంధించి పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించడం జరిగిందని, అందులో జిల్లాలో ఉన్న సంపన్న కుటుంబాలను మార్గదర్శులుగా, దిగువ స్థాయిలో ఉన్న కుటుంబాన్ని బంగారు కుటుంబంగా అభివర్ణించడం జరిగిందన్నారు. మార్గదర్శి కోవకు చెందినవారు బంగారు కుటుంబం వారిని దత్తత తీసుకుని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాట్సాప్ (9552300009) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఇంటి వద్దనే ఉండి ఫోన్ ద్వారా సర్వీసులను పొందే అవకాశం ఉంటుందన్నారు. అందులో విద్యుత్ బిల్లు, విద్యార్థుల హాల్ టికెట్స్ డౌన్లోడ్, పౌరులు సేవలను పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవల ద్వారా ప్రజలు ఇంటి వద్ద నుండి ప్రభుత్వం అందిస్తున్న సర్వీసులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిఎం సూర్య ఘర్ కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు గాను బ్యాంకుల నుండి రుణం కూడా ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా రెండు కిలోవాట్ల యూనిట్ ను ఏర్పాటు చేసుకుంటే 60 వేలు సబ్సిడీ, మూడు కిలోవాట్లు యూనిట్ కు 78 వేల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటివద్ద పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించిన

# జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్

### పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ

### గ్రామ సచివాలయ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ









**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01, రిపబ్లిక్ న్యూస్ :-**
ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలంలోని రాయమల్పాపురం గ్రామం ఎస్టీ కాలనీలో, నంద్యాల పట్టణం విసీ కాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమల్పాపురం గ్రామం బీసీ కాలనీలో వృద్ధ మహిళతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ ఏ పథకాలు వస్తున్నాయని... ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.

అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు ఏ ఏ సర్వీస్ లు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్ని రోజుల లోపల పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలు ప్రజలకు అందిస్తున్నారని స్పెషల్ అధికారి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది తదితరులు వారి వెంట ఉన్నారు.

# తండ్రి ఆశయాలకు తనయుడు తూట్లు

### ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ ఒకటి (రిపబ్లిక్ న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సి వర్గీకరణ పట్ల తమ వైఖరిని తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియా పాయింట్ దగ్గర విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మెస్పీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ విలేకరుల సమావేశం నిర్వహించామన్నారు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఎస్సీ వర్గీకరణ గురించి మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తమ వైఖరి తెలియజేయాలి గతం ఎస్సి వర్గీకరణ మా నాన్న ఆశయం అని, వైసిపి ప్లీనరి సమావేశాల్లో, పాదయాత్రలో, అనేక సమావేశాల్లో జగన్ గారు మాట ఇవ్వడం జరిగింది, ఇప్పుడు ఎస్సి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి ఆర్డినెన్స్ పంపిన తరువాత కూడా వర్గీకరణ పై నోరు విప్పడం లేదు, శాసన మండలి లో మెజారిటీ ఉన్న కనీసం వర్గీకరణ ప్రస్తావన ఎందుకు తీసుకు రావడం లేదు, ఈ ఎస్సీ వర్గీకరణ పై వైయస్సార్సీపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పూర్తి స్పష్టత తెలియచేయాలి అని అన్నారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మాదిగ మరియు ఉపకులాలు అందరూ ఏకమై జగన్ గారికి పుట్టగతులు లేకుండా చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ, మాదిగ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎంఎస్పి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు జి శివ నారాయణ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి మాదిగ, ఎంఎస్పి టౌన్ అధికార ప్రతినిధి మల్లెపోగు చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, మన్మోహన్,ప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం





మహానంది, ఏప్రిల్ 1(రిపబ్లిక్ న్యూస్): భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. మహానంది పుణ్యక్షేత్రంలో 2025 సం టెండర్ల ద్వారా సెల్ఫోన్లు %ఆ% లగేజీ భద్రపరచు, టెంకాయలు అమ్ముకొనుటకై లైసెన్స్ పొందిన వాటిని మంగళవారం కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాల్సిందిగా కోరారు. భక్తుల రద్దీతో దేవస్థానం ఆదాయం పెరుగుతున్నప్పటికీ దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఈవో ఎన్ శ్రీనివాస రెడ్డి, మహానంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని , మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, నరాల మోలేశ్వర్ రెడ్డి, గంగిశెట్టి మల్లికార్జునరావు, వేమూరు కేశవరావు, సుదర్శన్ రెడ్డి, పాశం రాజు, మండల టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ఉంటుంది





మహానంది, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్): మంచి కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని "మీ శ్రేయోభిలాషి"చిత్ర దర్శకుడు వి.ఈశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీ కామేశ్వరి సహిత మహానందీస్వర స్వామివార్ల దర్శనార్థం మహానందికి మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

# ఇచ్చోడలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు





**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధి దారులకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో తాసిల్దార్ సత్యనారాయణ రావు చే ప్రారంభించబడింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురం కోటేశ్వర్ మాట్లాడుతూ.. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్ల ఆధ్వర్యంలో.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ధనిక వర్గాలు అని తారతమ్యం లేకుండా పేదలకు సన్నబియ్యం ఈరోజు నుండి పంపిణి చేయడం ఒక గొప్ప విషయం అని..పేద కుటుంబాలు కూడా చక్కటి లబ్ధి పొంది సన్నబియ్యం ఉపయోగించుకోవాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కళ్లెం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలై జాకు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేషారావు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు..తాజా మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్.. విడిసి కమిటీ నాయకులు రేషన్ కార్డు లబ్ధి దారులు పాల్గొన్నారు...

# ఐరన్ చోరీకి సంబంధించి కేసు నమోదు.

మహానంది, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్):
మహానంది రైల్వే కాంట్రాక్టర్ కు చెందిన ఐరన్ చోరీకి సంబంధించి కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. రెండు టన్నుల ఐరన్ చోరీకి గురైంది అని దాని విలువ రెండు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని రైల్వే కాంట్రాక్టర్ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. .

## కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది





మహానంది, ఏప్రిల్ 01,(రిపబ్లిక్ న్యూస్):–
కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మంగళవారం మహానందిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిశెట్టి మల్లికార్జున,పాశం రాజు,పటాల శీను,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రం

# ఎంతో మహిమాన్వితమైనది



**మహానంది,ఏప్రిల్ 01 ,(రిపబ్లిక్ న్యూస్):-**
మహానంది పుణ్యక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదని కాకనూరు శారద జ్ఞాన పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి పేర్కొన్నారు.
మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రజా రిపబ్లిక్

బుధవారం 2 ఏప్రిల్ 2025

## అడ్లూరి కి మంత్రి పదవి రావాలని శ్రీ సాంబశివ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా దర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, హనుమాన్ దీక్ష పరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీ సాంబశివ దేవస్థానం లో అడ్లూరి పేరు మీద అర్చన చేయించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి రావాలని సాంబ శివున్ని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి జాజాల రమేష్,గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు రెడ్డవేని సత్యం ల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దీక్ష పరులకు శ్రీ సాంబ శివుని ఆలయం వద్ద బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శేర్ల రాజేశం, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జంగిలి తిరుపతి, నాయకులు మెడిశెట్టి లక్ష్మణ్,రాజారాపు నాగేందర్, ఆంజనేయస్వామి దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు

## వీర హనుమాన్ విజయ యాత్ర ను జయప్రదం చేయాలి

### - జగిత్యాల మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు విస్తృత ప్రచారం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 0 1 ( రిపబ్లిక్ న్యూస్)**

ఈనెల 7న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ను జయప్రదం చేయాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త వాడ, హనుమాన్ దేవాలయం, తహశీల్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో ని ప్రజానీకానికి, హనుమాన్ దీక్షపరులకు కరపత్రాలు అందజేసి, వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమంలో ర్యాలీని, స్వామి వారి శోభాయాత్రను హిందువులంతా విజయవంతం చేయాలని ఏసిఎస్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి,బండారి మల్లికార్జున్, చంద కిషన్ రావు, చింతల గంగాధర్, జున్ను సంతోష్, హనుమాన్ దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు బండారి రాజీ రెడ్డి, రామచంద్రం, నర్సయ్య, చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం ఎండపల్లి మండలం మారేడ్ పల్లె గ్రామంలో అనాధ పిల్లలైనా బిట్టుకు వర్షిత, అశ్విత్ లకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రూ.25000 /- లు ఆర్థిక సాయం అందించారు. ఇద్దరు పిల్లలకి ఉచితం గా హాస్టల్ సదుపాయంతో విద్య ను అందజేస్తామని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చరవాణి ద్వారా తెలిపారు. అనంతరం భారతీయ జనతా యువమోర్చా జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్ తన మిత్రుల సహకారంతో రూ.13000/- లను పిల్లలకు అందజేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక, వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, మాచర్ల సంజీవ్, నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మన్నే జితేందర్, మురళి, రమేష్, గుర్రాల శ్రవణ్ రెడ్డి, వడ్కాపురం రవి,మహేందర్, మందపల్లి శ్రీనివాస్, బచ్చుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు కేవలం ఆఫ్ లైన్ లోనే చేయాలి- ఎంపిడిఓ లక్ష్మణ్

**అదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):-**



రాజీవ్ యువ వికాసం కొరకు మరి గతంలో అప్లై చేసుకున్న వాళ్లు ఈరోజు వరకు అది అప్లై చేసుకోకూడదు పార్టీ శ్రేణుని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది ఎందుకంటే ఆన్లైన్ లో అప్లికేషన్ చేయకూడదు ఆఫ్ లైన్ లోనే అప్లై చేసుకోవచ్చు. ఈరోజు నుంచి మొదలుపెడితే 14-4- 2025 వరకు అంటే అంబేద్కర్ జయంతి వరకు మండల ఆఫీసులు అప్లికేషన్ మండల ఆఫీస్ లో ఉంటది..గ్రామాలలో అయితే గ్రామపంచాయతీలో ఉంటుంది అని ...అప్లికేషన్ ఫామ్ తీసుకొని దానికి ఫోటో అతికించి దాంట్లో వివరాలన్నీ నింపి తర్వాత వివరాలను నింపకుంటే గ్రామం, మండల ఆఫీస్ లో హెల్ప్ డేస్ ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది.వారే అప్లికేషన్ ఫామ్ నింపి ఇస్తారు. ఈ అప్లికేషన్స్ అన్ని కూడా మండల ఆఫీసులో లేదా వాళ్ళ గ్రామపంచాయతీలో ఇస్తే వాళ్ళు తెచ్చి మల్ల మండల్ ఆఫీస్ లో ఇస్తారు దాని ద్వారా మళ్లీ మనకు టార్గెట్స్ ఇవ్వడం జరుగుతుంది దాన్ని స్కూటీనీ చేసిన తర్వాత 15 ౦4-2025 నుంచి 15-05- 2025 వరకు అంటే దాదాపు 1 నెల రోజులు వరకు దాన్ని స్క్రుటిని చేసి డిఆర్డిఓ ఆఫీస్ కు పంపించడం జరుగుతుంది. ఎవరైతే ఆసక్తి గల వారు వారి ఇన్కాం సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ,రేషన్ కార్డు... రేషన్ కార్డు లేకపోతే ఇన్కమ్ సర్టిఫికెట్ పెట్టవచ్చు... ఇన్కమ్ సర్టిఫికెట్ లేకపోతే భయపడవద్దు...రేషన్ కార్డు పెట్టవచ్చు...ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకొని ఉంటే పట్టా పాస్ బుక్ పెట్టవచ్చు..బ్యాంకు డిటైల్స్ ఇవన్నీ డాక్యుమెంట్లు పెట్టి మండల ఆఫీస్ లోనైనా.. గ్రామపంచాయతీలోనైనా అప్లై చేసుకోవాలి.. గ్రామపంచాయతీలో అప్లై చేసుకున్న తర్వాత దరఖాస్తులన్నీ సంబంధిత సెక్రటరీ మండల్ ఆఫీస్ కు తీసుకొని వస్తాడు...మండల్ ఆఫీస్ లో తగినన్ని అప్లికేషన్ ఫామ్స్ దొరుకుతాయని కాబట్టి బయట ఎవరు కూడా అప్లై చేయవద్దని ఓన్లీ ఆఫ్ లైన్ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని... మండల ఆఫీస్ లో ఒకరోజు క్యాస్ట్ వైస్ వారిగా కుల సంఘాలతో ఎంఆర్ఓ ఆఫీస్ లో అయినా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇది అవగాహన కోసం..మరియు గతం లో అప్లికేషన్ చేసుకున్నవారికి తమ తమ అప్లికేషన్ ను మాడిఫై చేసుకోవడానికి మార్చుకోవడానికి ఆప్షన్ కూడా ఇవ్వడం జరిగింది..ఒకే ఆప్షన్ ను అందరు అప్లై చేసుకోవచ్చు యూనిట్ తక్కువగా ఉండవచ్చు కాబట్టి ఇప్పుడు మార్చుకునే అవకాశం ఉంది...అని ఇచ్చోడ ఎంపిడిఓ లక్ష్మణ్ తెలిపారు.

## ఆదివాసీ లను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**తమ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఉన్నతంగా ఎదగాలి**

**జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.**

**లైసెన్స్ మేళ, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తాం.**

**ఆదివాసీలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**పాల్గొన్న తొమ్మిది తెగల ఆదివాసీ పెద్దలు, రాయి సెంటర్ పెద్దలు, ఆదివాసి నాయకుల తో పోలీసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం.**

**పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మాకు సహాయ సహకారాలు అందిస్తుంది - ఆదివాసి నాయకులు.**







**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):-** ఆదివాసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చెందించాలని లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈరోజు ఉట్నూర్ నందు ఆదివాసులతో ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులకు సంబంధించిన తొమ్మిది తెగల నాయకులు, పెద్దలు, రాయి సెంటర్ నిర్వాహకులు, నాయకులు ఈ ఆదివాసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన పోలీసు ఉన్నతాధికారులందరూ ఆదిలాబాద్ జిల్లా యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను తెలియజేశారని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉన్నాయని, అవి తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రజలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. తమ 9 తెగల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ఎదగాలని కోరుకున్నారు. ఆదివాసీ నాయకులు తెలిపిన సమస్యలను తనకు సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహిస్తామని ఉద్యోగాలు వచ్చిన యువత ఉద్యోగాలు చేసే విధంగా నాయకులు తల్లిదండ్రుల ప్రోత్సహించాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామాన జిల్లా పోలీసు యంత్రాంగంతో పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహించి చైతన్య పరుస్తామని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరంగా ఉన్నందున ప్రత్యేకంగా యువతకు లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసి నాయకులు తెలియజేస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం తమకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తుందని, తోడ్పాటును అందిస్తుందని, తెలపడం తనకెంతో అనందదాయకమని అన్నారు. ఆదివాసులు గంజాయి మాదకద్రవ్యాల బారిన పడకుండా దళారుల ద్వారా మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆదివాసి నాయకులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పలువురు నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది, తదుపరి ఆదివాసీ నాయకులతో కలిసి సామూహికంగా భోజన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గోడం గణేష్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్,మెస్రం మనోహర్, మెస్రం వెంకటరావు కెస్లాపూర్ ఆలయ పీఠాధిపతి ఆదివాసి సార్ మేడిలు, పటేల్, 9 తేగల నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ జి మొగిలి, జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు మనోహర్, సునీల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 సిబ్బంది వీలైనంత త్వరగా సంఘటన స్థలాలకు చేరుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**పరిధిలో పెట్రోలింగ్, గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి.**

**సంఘటన స్థలాలలో సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి.**

**నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలను అందించాలి**





**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):-** బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 సిబ్బందితో మరియు జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే త్వరగా సంఘటన స్థలాలకు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందనే నమ్మకం జిల్లా ప్రజలకు కలిగేలా విధులను నిర్వర్తించాలని సూచించారు. నీతి నిజాయితీతో విధుల నిర్వర్తించి జిల్లా పోలీసు యంత్రాంగానికి మరింత కీర్తి ప్రతిష్టలను చేకూర్చే విధంగా విధుల నిర్వర్తించాలన్నారు. బ్లూ కోర్ట్ సిబ్బంది తమకు కేటాయించిన పరిధిలో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మండల పరిధిలో నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ సిబ్బంది విధులపై పర్యవేక్షిస్తూ క్రమబద్ధీకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గల డయల్ 100 సిబ్బందిని మూడు కేటగిరీలుగా విభజించి విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా డయల్ హండ్రెడ్ వచ్చే వాటిలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనేవి తెలుసుకొని విభజన ఉంటుందని స్పష్టం చేశారు. హైవేలలో బ్లూకోర్టు విధులు నిర్వహించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పాయింట్ బుక్కులను ఏర్పాటు చేసి వాటిని ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా పాత నేరస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 సిబ్బందికి బందోబస్తులు పిటిషన్ ఎంక్వైరీలు ఉండకుండా ఎస్ హెచ్ ఓ లు తగ చర్యలను చేపట్టాలన్నారు. రాత్రి పదిన్నర తర్వాత అనవసరంగా గుంపులు గుంపులుగా తిరిగే వారిపై ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించి అనుమానస్పదంగా ఉండే వారి వేలిముద్రలను సేకరించాలని సూచించారు. డయల్ 100 కి ఫోన్ చేసే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సిబ్బందికి పక్కాగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు భీమేష్, గుణవంత రావు,పాండే రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరి పై బెట్టింగ్ కేసు నమోదు.**

**బెట్టింగ్, గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**

**బెట్టింగ్ నిర్వహించిన, పాల్పడిన, బెట్టింగ్ యాప్స్ తో ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు.**

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):- యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్లకు, %ఖూా% బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మంగళవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు.

వివరాలలో

%జతీ.చీశీ. 139/2025 ఖ/ూవఎ. ూ% గేమింగ్ చట్టం యొక్క 9(1) నిన్న అంటే 31.03.2025 నాడు 18.35 గంటలకు %×(్రా%. అశోక్) %ఎజ-2195, ్రాజ%-3147తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఆదిలాబాద్లోని %ఱ×జు% గ్రౌండ్లో కొందరు వ్యక్తులు ఆన్లైన్ (%జ=×జదీజు%99 యాప్) %ఖూా% బెట్టింగ్ ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే నేను %ఎజ ధ్రూజ% తో కలిసి ఆదిలాబాద్లోని %ఱ×జు%కి పరుగెత్తగా, ఒకరు జోగు సాయికుమార్, %ూ/శీ%: పోచన్న, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: మూనూరు కాపు, %ూఎఎ%: బైక్ మెకానిక్, %=/శీ%. కచ్చకంటి గ్రామం, ఆదిలాబాద్. ఓపెన్ ప్లేస్ డైట్ గ్రౌండ్ ఏరియాలో 18.45 గంటలకు ఆన్లైన్ ద్వారా ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. విచారణలో %ూా2, ూా%-1 అని ఒప్పుకున్నాడు. షేక్ సజీద్ %ూ/శీ%: షేక్ హనీఫ్, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: ముస్లిం, %ూఎఎ%: బైక్ మెకానిక్, %=/శీ%. రామై విలేజ్, ఆదిలాబాద్ కమిషన్ నేరం చేసి తన నేరాన్ని అంగీకరించాడు. మరియు %ూా%1 ఫోన్ను పరిశీలించగా, అతను ఆన్లైన్ బెట్టింగ్ %జ=×జ-దీజు%99 యాప్లో నమోదు చేసుకున్నట్లు మరియు %ూా%2 నుండి డబ్బు తీసుకుంటున్నట్లు కనుగొనబడింది. ఈ మేరకు ఈరోజు అతడిని అరెస్టు చేశారు. వెంటనే నేను %ూా%1 మరియు %ూా%2 నిందితుల ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాను నమోదు చేసాను. అనంతరం వీరి వద్దనుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అలాగే %ఖూా% క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.

%ఖూా% బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బెట్టింగ్ ప్రోత్సహించిన, నిర్వహించిన, బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి సునీల్ కుమార్, కరుణాకర్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి : నాగవంశీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్ల్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్ట్‌లతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకోచ్చాడు.





# ఇండస్ట్రీలో అలాంటి వాళ్లకే అవకాశాలు

## : పాయల్ రాజ్ పుత్ ఆవేదన

ఆర్‌ఎక్స్100 సినిమాతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన పాయల్ రాజ్ పుత్... ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆమె చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "నటులుగా కెరీర్ ప్రారంభించడం చాలా కష్టం. ప్రతిరోజూ ఏదో ఒక అనిశ్చితి వెంటాడుతూనే ఉంటుంది. బంధుప్రీతి, వివక్ష రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో టాలెంట్ ఉన్నా నిరూపించుకోవడం కష్టంగా మారుతోంది" అని పాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పేరున్న కుటుంబాల నుంచి వచ్చిన వారికే అవకాశాలు దక్కుతున్నాయని, టాలెంట్ ఉన్నా సరైన గుర్తింపు లభించడం లేదని ఆమె పరోక్షంగా వ్యాఖ్యానించింది. "ఆధిపత్య ధోరణులు ఎక్కువగా ఉండే ఈ (సినీ) ప్రపంచంలో నా శ్రమ, అంకితభావం నిజంగా ఫలితాన్నిస్తాయా అని ప్రశ్నించుకున్నప్పుడు... ఏమో అనే సందేహం కలుగుతుంది. బాగా పేరుప్రఖ్యాతులు కలిగిన ఇంటి పేర్లు కలిగిన వారికి, సమర్థులైన ఏజెంట్లు ఉన్నవారికి అవకాశాలు వెళ్లడాన్ని గమనించాను. నా ప్రతిభతో నేను ఇక్కడ నెగ్గుకురాగలనా అని ఆలోచిస్తుంటాను. అందుకే నటులుగా ఉండడం కంటే కఠినమైన కెరీర్ మరొకటి ఉండదేమో! ప్రతి రోజూ అనిశ్చితే! ఎందుకంటే ఇక్కడ బంధుప్రీతి, పక్షపాతం అనే అంశాలు ప్రతిభను తెరమరుగు చేస్తుంటాయి" అని పాయల్ రాజ్ పుత్ సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. కాగా, నెటిజన్లు పాయల్ రాజ్ పుత్ కు మద్దతు పలుకుతున్నారు. ఇండస్ట్రీలో ఎవరి అండ లేకుండా వచ్చిన నటీనటులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నారని, వారసులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని పలువురు నెటిజన్లు సైతం కామెంట్ చేస్తున్నారు. అయితే, పాయల్ చేసిన ఈ వ్యాఖ్యలపై కొందరు సినీ విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎవరి అండ లేకున్నా రాణించవచ్చని, అవకాశాలు రావడం అనేది వ్యక్తిగత నైపుణ్యంపై ఆధారపడి ఉంటుందని వారు అంటున్నారు.

# శోభితకు బంపరాఫర్

## తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# విడుదలైన నాలుగురోజుల్లోనే 200 కోట్లు వసూలు

## ఎంపరాన్-2 రికార్డు

ఒకవైపు వివాదాలను ఎదుర్కోంటునే మరోవైపు బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది మలయాళ చిత్రం ఎల్ 2 ఎంపురాన్ . మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్ గోద్రా అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పడంతో పాటు మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. అయితే ఎన్ని వివాదాలు వచ్చిన కలెక్షన్స్‌లో మాత్రం తగ్గట్లేదు ఈ చిత్రం. విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. దీంతో నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల రాబట్టిన తొలి మలయాళ చిత్రంగా ఎంపురాన్ రికార్డు నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ రికార్డు 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా పేరిట ఉండగా.. తాజాగా ఈ రికార్డును అధిగమించింది.



# ప్రభుత్వం విద్యను అమ్మకానికి పెట్టడం బాధాకరం

## : దర్శకుడు వేణు ఊడుగుల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూముల్లో పర్యావరణ విధ్వంసానికి తెగబడుతున్న రేవంత్ ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విధ్వంసంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు స్పందించారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై విరాట పర్వం సినిమా దర్శకుడు వేణు ఊడుగుల స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. విశ్వవిద్యాలయ భూమి ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో పాటు భవిష్యత్ తరాలకు చెందినది మాత్రమే కానీ అత్యధిక ధరకు చెల్లించే వారికి కాదు. ఈ విషయం పక్కన పెట్టి ప్రభుత్వం విద్యనే అమ్మకానికి పెట్టింది. ఇది అభివృద్ధి కాదు, ఇది మన భవిష్యత్తును తాకట్టు పెట్టడం. విద్యను అందించడానికి ఉన్న స్థలలాను అక్రమంగా అమ్మేస్తుంటే ఈ అన్యాయాన్ని చూస్తూ ఉండలేము. ఈ భూ కబ్జా ఆపాలంటూ వేణు కోరారు.



# 'హిట్-3' నుంచి కొత్త పోస్టర్...

## ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా నాని

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శైలేశ్ కొలను కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మూవీపై అంచనాలను భారీగా పెంచేశాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నాని మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో స్టైలిష్‌గా గన్ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ నాని ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్‌కు 'లోడెడ్ అండ్ కుక్డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చి, మరో 30 రోజుల్లో హిట్-3 వస్తుందని పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో శైలేశ్ కొలను హీరో నానిని విభిన్నంగా చూపించబోతున్నారు. ఇప్పటికే కశ్మీర్ ప్రాంతంలో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. నాని సొంత బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమాతో కలిసి యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.



# టోల్ గేట్లకు గుడ్‌బై ?




**కర్నూలు బ్యూరో, ఏప్రిల్ 1 ( రిపబ్లిక్ న్యూస్):**

టోల్ గేట్లకు గుడ్ బాయ్ చెప్పే తరుణం త్వరలో రానుంది. వాహన యజమానులకు త్వరలో తీపి కబురు అంద నుంది. టోల్ గేట్ల వద్ద వేచి ఉండవలసిన అవసరం ఇక నుండి ఉండదు. టోల్ ఛార్జిలు ఒకే సారీ చెల్లించే అవకాశం కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకొనుందీ. జాతీయ రహదారి మీద సరి కొత్త టెక్నాలజీ అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. దేశంలో జాతీయ రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. ప్రయాణం మరింత సులభంగా, వేగంగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త విధానాలను తీసుకువస్తోంది. దీంతో టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి నిరీక్షణకు స్వస్తి పలికే అవకాశం ఉంది. అటు టోల్ ఛార్జీల భారం తగ్గించేందుకు కూడా ఈ విప్లవాత్మక మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది. ఈ విషయాలన్ని స్వయంగా రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంతో వాహనదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

## వార్షిక, జీవితకాల టోల్ ఫీజులు:

రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. సంవత్సరానికి రూ.3,000 లేదా 15 సంవత్సరాలకు ఒకేసారి రూ.30,000 చెల్లించేలా వార్షిక , జీవితకాల టోల్ ఫీజులను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీనివల్ల

## జాతీయ రహదారులపై సరికొత్త టెక్నాలజీతో టోల్ ఛార్జీలు

ప్రభుత్వానికి నిరంతరాయంగా ఆదాయం వస్తుంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాల వద్ద వాహనదారులు నిరీక్షించే సమయం ఆదా అవుతుంది. ఈ విధానం అమల్లోకి వస్తే టోల్ గేట్ల వద్ద నెలకొనే ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టవచ్చు.

## శాటిలైట్ టోలింగ్, టెక్నాలజీతో టోల్ వసూళ్లు సులభతరం

శాటిలైట్ ఆధారిత టోలింగ్ విధానం గురించి కమిటీలు చర్చిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ ఏ ఎన్ పి ఆర్ మరియు ఫాస్టగ్ సాంకేతికతలను ఉపయోగించి టోల్ వసూళ్లను మరింత సులభతరం చేయాలని నిపుణుల ప్యానెళ్లు సిఫారసు చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే టోల్ గేట్ల వద్ద వాహనాలు ఆగకుండానే ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది.మౌలిక సదుపాయాల అభివృద్ధికి టోల్ ఛార్జీలు ఎంతో అవసరమని గడ్కరీ స్పష్టం చేశారు. "మంచి రోడ్డు కావాలంటే దానికి డబ్బు చెల్లించాలి అనేది మా విధానం" అని ఆయన కుండబద్దలు కొట్టారు. నాణ్యమైన రోడ్ల నిర్మాణం, నిర్వహణకు టోల్ ఛార్జీల ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఏపీలో పెరిగిన టోల్ ఇలా.. ప్రతి కి.మీ.**

| వాహనం | ఇప్పటివరకు | ఇకపై | పెరిగినది |
|---|---|---|---|
| కారు, జీపు | రూ.1.46 | రూ.1.51 | 5 పైసలు |
| బస్సు/లారీ డబుల్‌యాక్సిల్ | రూ.4.96 | రూ.5.14 | 18 పైసలు |
| బస్సు/లారీ త్రీ యాక్సిల్ | రూ.5.41 | రూ.5.60 | 19 పైసలు |
| 4-6 యాక్సిల్ భారీ వాహనాలు | రూ.7.78 | రూ.8.06 | 28 పైసలు |
| 7 యాక్సిల్‌కంటే ఎక్కువ ఉండేవి | రూ.9.47 | రూ.9.81 | 34 పైసలు |

## త్వరలో కొత్త విధానం

పొడలో టోల్ గేట్లు వద్ద కొత్త విధానం కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం టోల్ గేట్ల వద్ద ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలు, ఛార్జీల మోతతో సతమతమవుతున్న వాహనదారులకు ఈ కొత్త విధానం నిజంగా ఊరటనిచ్చే అంశం. తరచూ జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి టోల్ ఛార్జీల భారం తగ్గించడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ వసూళ్లలో పారదర్శకత, వేగం పెంచేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు.

## టోల్ ప్లాజాల మధ్య దూరంపై స్పష్టమైన నిబంధనలు!

టోల్ ప్లాజా
మధ్య దూరం పై
స్పష్టంగా నిబంధనలు
2008 నిబంధనల ప్రకారం, ఒకే జాతీయ రహదారిపై రెండు టోల్ ప్లాజాల మధ్య కనీసం 60 కిలోమీటర్ల దూరం ఉండాలి. ఈ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు జాతీయ రహదారుల ఫీజు నియమాలు, 2008 ప్రకారం నడుస్తాయి. 2023-24లో టోల్స్ ద్వారా రూ.64,809.86 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 35% ఎక్కువ కావడం విశేషం ఒక్కసారిగా పసిడి ధరలు పతనం.. కొనుగోలుదారుల్లో ఆనందం! ఒక్కసారిగా పసిడి ధరలు పతనం.. కొనుగోలుదారుల్లో ఆనందం!కొత్త టెక్నాలజీతో టోల్ వసూలు విధానాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ విధానం అమల్లోకి వస్తే జాతీయ రహదారులపై ప్రయాణం మరింత సులభంగా, ఆహ్లాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ప్రభుత్వం చెబుతుంది.

### ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద

# కేటాయించిన లక్ష్యాలను సాధించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01, రిపబ్లిక్ న్యూస్ :-**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓ, ఏపీడి లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల లక్ష్య ప్రగతి సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ కింద పశువులకు నీటి తొట్ల నిర్మాణం, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ఉపాధి వేతనదారుని దినసరి వేతాన్ని పెంచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి నుండే కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ, ఎపీడీలను ఆదేశించారు. పశు వుల మంద గుంపుగా ఉన్న, నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పశువులకు నీటితొట్ల పనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమల్పాపురం గ్రామంలో జిల్లా ఇన్చార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిచే పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటితోట్ల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీ లాగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.




అలాగే జిల్లాకు నిర్దేశించిన 2,500 సేద్యపు నీటి కుంటల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు 20 శాతం ఉపాధి కూలీలు సేద్యపు నీటి కుంటల పనులకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఇన్ లెట్, అవుట్ లెట్, సిల్ట్ ట్రాప్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అవుట్ లెట్ పనులకు మెటీరియల్ నిమిత్తం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9,560 కిలోమీటర్ల మేర పంట కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంట కాలువ, ఫీడర్, సప్లై ఛానల్ సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి వేతనదారులకు 300 రూపాయలు కూలీ గిట్టుబాటు అయ్యేలా పొడవు, వెడల్పు లోతుతో కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలువ పనులను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో 42 చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత స్థాయిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన దినసరి వేతన రేటు 300 నుండి 307 రూపాయల వరకు దినసరి వేతనం పొందేందుకు ఖచ్చితమైన మార్కౌట్లు ఇచ్చి పనులు చేయించేందుకు మేట్లు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం రోజుగార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించిన మార్కౌట్, దినసరి వేతనంపై ఖచ్చితమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో 75 లక్షల పది దినాలకు గాను 74.75 లక్షల పది దినాలు పూర్తి చేసి 99.67% సాధించారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించడంలో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ఎంపీడీఓలు వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. 9850 కుటుంబాలు వందరోజుల పని దినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతన దారునికి చెల్లించిన సరాసరి వేతనము 249.90 రూపాయలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 854 పశువుల షెడ్లకు కాను 586 షెడ్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 268 షెడ్లు వివిధ దశలలో ఉన్నాయన్నారు. మంజూరైన 1017 సీసీ రోడ్లకు గాను 951 సీసీ రోడ్డును పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 1399 ఫారం పాండ్ల నిర్మాణాలకు గాను 95 పూర్తి చేసి మిగిలిన 1304 ఫారం పాండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 10,268 కిలోమీటర్ల పంట కాలువల పునరుద్ధరణ పనులకు గాను 9415 కిలోమీటర్ల పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు మంజూరైన 2900లో ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధికి గాను 2331 ఎకరాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

# పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటితో 10వ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. మార్చ్ 17వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు 31వ తేదీ పూర్తి అవ్వాల్సి ఉండగా రంజాన్ పండుగ సందర్భంగా పదవ తరగతి చివరి పరీక్ష అయిన సోషల్ పరీక్షను ఇవాళ ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ. ఉదయం 9:30 గంటలకు పరీక్ష



ప్రారంభమవగా మధ్యాహ్నం 12:45 నిమిషాలకు పూర్తయింది. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పూర్తవడంతో పరీక్షలు రాసి బయటికి వచ్చిన విద్యార్థులు కేరింతలు కొడుతూ సంతోషంతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. కాగా మార్చ్ 17వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 66,317 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసారు ఈ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 130 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసి అందులో 60 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసారు. ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించారు.కర్నూలు జిల్లాలో చివరి రోజు 10వ తరగతి సోషల్ పరీక్షకు 31,485 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 31,192 మంది విద్యార్థులు హయారయ్యారు మిగిలిన 293 మంది విద్యార్థులు చివరి రోజు పరీక్షకు గైరాహాజరయ్యారు.అదే విదంగా ఓపెన్ 10%ష్ట్ర% పరీక్షలు రాయాల్సిన 935 మంది విద్యార్థులకు గాను 798 మంది విద్యార్థులు హాజరయ్యారు మిగిలిన 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదు. కర్నూలు జిల్లాలో ఇవాళ జరిగిన 10వ తరగతి చివరి పరీక్షకు హాజరైన విద్యార్థులు పరీక్షలు పూరతైన అనంతరం పరీక్షల కేంద్రాల నుంచి కేరింతలు కొడుతూ బయటికి వచ్చి పాఠశాల విద్యకు బాయ్ బాయ్ అంటూ ఆనందంతో స్నిహితులతో కలిసి గాలిలోకి పేపర్లు ఎగరేస్తూ స్నేహితులకు ఆనంద వీడ్కోలు తెలుపుకున్నారు....

# జిల్లా వృద్ధిరేటు 15 శాతం సాధించేలా ప్రణాళిక రూపొందించండి

**జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్**

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 01, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల జాతీయోత్పత్తి 15% వృద్ధిరేటుపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా స్పెషల్ అధికారి జె. నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గత సంవత్సరం జిల్లా గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ గా 43,630 కోట్లగా ఉందని... ఈ ఏడాది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో 50,726 కోట్లకు పైగా పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయరంగంతో పాటు అనుబంధ రంగాలైన ఉద్యాన, పాడి పరిశ్రమ, చేపల పెంపకం తదితర రంగాలలో విస్తృతంగా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభం వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో చాలా వరకు 60:40 నిష్పత్తిలో ఉంటాయని సంబంధిత అంశాల్లో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సాయిల్ హెల్త్ కార్డ్స్, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి సారించాలన్నారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా రెండు రకాల పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాల పెంపకం పై కూడా రైతులను మోటివేట్ చేయాలన్నారు. రైతుల ఉపయోగం కోసం నిర్మించిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ లు కూడా రైతులకు లీజు ఇచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని శీతల గోడౌన్ లుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మైక్రో ఇరిగేషన్ క్రింద ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు డ్రిప్ సౌకర్యం పెట్టుకోవడానికి 90 నుండి 100 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి రైతుకు



డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించేలా చూడాలన్నారు. అదే విధంగా వ్యవసాయ బోర్లు ఉన్న రైతులందరిన్ని డ్రిప్ ఇరిగేషన్ వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి అనివార్య కారణాల వల్ల పశు సంపద మృత్యువాత పడితే రైతులు ఇబ్బంది పడకుండా సంబంధిత నష్టానికి భీమా సదుపాయంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువులు అన్నింటికి వాక్సినేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పరిశ్రమను పెంచేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మైనింగ్ కు సంబంధించి త్వరలో సిఎఫ్ఈ చార్జెస్ తగనున్న నేపథ్యంలో సదరు విషయం లీజుదారులకు తెలియజేయాలన్నారు. అదే విధంగా మైనింగ్ లోడ్ తరలిస్తున్న వాహనాలు తప్పనిసరిగా కెమెరాలో క్యాప్చర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం ఉద్యాన పంటల విస్తరణతో పాటు సోయాబీన్, పండ్ల తోటల అభివృద్ధి చేస్తే వృద్ధి రేటు శాతం పెంచే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని నాలుగు మండలాలైన దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఒకే పంటకు పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. సాగునీటి కాలువల ద్వారా పారే నీటిని అవసరం లేకున్నా పంటలకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో కార్బన్ పరిమాణం తగ్గి ఆల్కనిటీ శాతం పెరగడం వల్ల దిగుబడి తగ్గి రైతులు ఒకే రకం విత్తనం వేసిన పండిన పంటలో వ్యత్యాసం రావడం జరుగుతుందన్నారు. అందుకు భూ సాంద్రతను పెంచడానికి సాయిల్ రేక్లమేషన్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జి అధికారికి వివరించారు. అదే విధంగా జిల్లాలో




టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు స్థలం కేటాయించడం జరిగిందని కానీ నిర్మాణం మాత్రం జరగలేదని జిల్లా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారు రైతులు పశుగ్రాస పెంపకంపై దృష్టి సారించాలని ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులతో అన్ని ఫార్మ్ పాండ్స్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సమ్మర్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపుకోవాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంచార్జి అధికారి ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా ఎప్పటికపుడు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి సంబధిత యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి అర్బన్ ఏరియాలో హెచ్2ఎస్ కిట్ల ద్వారా తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పైప్ లైన్స్ చివర్లో ఎటువంటి లీకేజిలు, నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com